
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





బుధవారం, మే 20, 2026 | పేజీలు :6


సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన

# చర్యలు తీసుకోవాలి

## సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



**నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి** మంగళవారం నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం మరియు బాలసదనం హోమ్ నీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్ లో ఉన్నారా హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు చిల్డ్రన్స్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత

# ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని చేరుకోవాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



# ఇంటాక్ కార్యక్రమాలకు పూర్తి

# సహకారం అందిస్తాం

-మహబూబ్‌నగర్, కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఇంటాక్ సేవలు అభినందనీయం



నైపుణ్యాభివృద్ధితో యువత

# అన్ని రంగాల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల మే 19(ప్రజా జ్యోతి):** యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని,ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా నిర్వహిస్తున్న"యూత్ వీక్ సెలబ్రేషన్స్" సందర్భంగా మంగళవారం గద్వాల ఏటీసీలో విద్యార్థులకు కెరీర్,స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఏటీసీ కేంద్రంలో అత్యాధునిక పరికరాలతో అందిస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు



మాజీ మంత్రి
డా. విరసనోల్ల. శ్రీనివాస్ గౌడ్



# పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసే వరకు

# పోరు ఆగదు

# ఇంటాక్ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తాం

మహబూబ్‌నగర్, మే 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవకాశాలు కల్పించడంలో ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని చాప్టర్ కార్యకలాపాల వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటాక్ చాప్టర్ ప్రధాన పరిరక్షకురాలిగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ పరిరక్షణలో పంచాయతీల పాత్రపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చాప్టర్ నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

సమావేశంలో ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్ కన్వీనర్ డా. టి. నాగేందర్ స్వామి సంస్థ లక్ష్యాలు, కార్యక్రమాలు, వారసత్వ పరిరక్షణకు సంబంధించిన చర్యలను కలెక్టర్‌కు వివరించారు. కో-కన్వీనర్ చంద్రకుమార్, అదనపు కో-కన్వీనర్ వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వివిధ పోటీలు, విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా సభ్యత్వం పొందిన సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఇంటాక్ ఢిల్లీ నిర్వహించిన "సెలబ్రేటింగ్ ఇండియా" జాతీయ పోస్టర్ పోటీలలో ప్రాంతీయ, చాప్టర్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసే వరకు పోరు ఆగదు

మహబూబ్‌నగర్, మే 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 15 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న పాదయాత్రకు భయపడే ప్రభుత్వం హడావుడిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించారు. ఉన్నతాధికారులు, ప్రాజెక్టు ఈఎన్సీలు లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం వరకు పూర్తి చేశామని, ప్రస్తుతం కేవలం 10 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. పంప్ హౌస్‌ల నుంచి టన్నెలింగ్ పనుల వరకు పూర్తి చేశామని, కాలువల టెండర్లు కూడా ఖరారు చేశామని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ టెండర్లను రద్దు చేసిందని ఆరోపించారు. ఆ టెండర్లను కొనసాగించి పనులు పూర్తి చేసి ఉంటే ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగు రిజర్వాయర్లలో నీరు కళకళలాడేదని అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే భయంతోనే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు.

రైతుల ప్రయోజనాలు, జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్షంగా తాము ఏకమై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికే పాదయాత్ర చేపడుతున్నామని చెప్పారు. త్వరలో నిర్వహించనున్న పాదయాత్రకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

పాదయాత్ర ప్రకటన వెలువడగానే ప్రభుత్వం భయపడి ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించిందన్నారు. అయితే ఒక్కరోజు కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించని మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్షలు నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు.

నార్లాపూర్, ఏదుల, వట్టెం పంప్ హౌస్‌లు, రిజర్వాయర్లను సందర్శించి ఇంజనీరింగ్ అద్భుతాన్ని ప్రజలకు వివరించాలని ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు సవాల్ విసిరారు. వచ్చే నెలలో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు విశ్రమించబోమని హెచ్చరించారు. తాము రాజకీయ విమర్శలు చేయడం లేదని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడమే తమ లక్ష్యమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. పాదయాత్ర ద్వారా కేసీఆర్ హయాంలో చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత రెండున్నర ఏండ్లలో చేపట్టిన పనులను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ద్వారా రైతులు, ప్రజలను చైతన్యపరుస్తామని ఆయన పేర్కొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో యువత అన్ని రంగాల్లో రాణించాలి

యువతలో సృజనాత్మకతను,వినూత్న ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.పరిశ్రమలు,ఎస్సీ సంక్షేమ, మత్స్యశాఖ,బ్యాంకింగ్ తదితర రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు.పీఎం ఈజీపీ,ముద్ర,విశ్వకర్మ వంటి పథకాల ద్వారా బ్యాంకు రుణాలు పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు.యువత కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటే స్టేజ్ ఫియర్ తగ్గి,ఇంటర్వ్యూలలో ధైర్యంగా మాట్లాడగలరని అన్నారు.హిందీ,ఆంగ్ల భాషలతో పాటు జపనీస్,జర్మన్ వంటి విదేశీ భాషలను నేర్చుకుంటే ఇతర రాష్ట్రాలు,విదేశాల్లోనూ ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు.సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగాలు రావాలని ఎదురుచూడకుండా,ఎక్కడ అవకాశాలు లభించినా తమ ప్రతిభను చాటేందుకు సిద్ధంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు.క్రమశిక్షణ,నైపుణ్యాభివృద్ధితో తమ కెరీర్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం అలంపూర్ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన ఆర్కియాలజీ శాఖ రూపొందించిన బ్రోచర్లను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు.అలాగే ఏటీసీలో విద్యార్థులకు శిక్షణ అందించేందుకు వినియోగిస్తున్న యంత్ర పరికరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీవైఎస్‌వో రామలింగేశ్వర గౌడ్,పర్యాటక శాఖ ఏడి నాగలక్ష్మి,జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత,మత్స్యశాఖ అధికారి షకీలా భాను,మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,ప్రిన్సిపల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి


మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. చిల్డ్రన్స్ కి మరియు వృద్దులకు అరటి పండ్లని అందజేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్దుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని చేరుకోవాలి

నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మక్తల్ నియోజక వర్గంలోని మండలాలకు నిర్దేశించిన ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం, సాధన పై జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజక వర్గానికి ఇచ్చిన లక్ష్యం, ఇప్పటి వరకు సాధించిన ప్రగతి పై చర్చించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా మంజూరైన ఇండ్లు, ప్రస్తుతం వాటి పరిస్థితి నీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో చర్చించి, ఎందుకు వెనక బడి ఉన్నారో సంజాయిషి కోరారు. పంచాయతీ కార్యదర్శులకు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకమే ప్రధానం అని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని సున్నితంగా హెచ్చరించారు. అలాగే ఎంపీడీవోలు సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాలను వేగిరం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. లబ్ధిదారులకు రుణాలు ఇప్పించి నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. మక్తల్ నియోజక వర్గంలో నర్వ మండలం ఇండ్ల నిర్మాణం లో కాస్త ముందు వరసలో ఉందని, చివరి వరసలో మక్తల్ పట్టణం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల ఇన్ ఛార్జ్ లు, హౌసింగ్ ఏ ఈ లు నిర్మాణాలలో వేగం పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినం రోజున మళ్ళీ కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉందని, అంతలోపు ఉన్న ఇండ్ల నిర్మాణాల లక్ష్యాన్ని సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కంటెనరిని ఢీ కొట్టిన కారు ఒకరు మృతి పలువురికి గాయాలు





**వెల్దండ మే 19**

వెల్దండ మండల పరిధిలోని కొట్రగేటి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది పోలీస్ ల వివరాల ప్రకారం

వంగూరు మండలం కిష్టం పల్లి గ్రామానికి చెందిన జాజాల జయమ్మ భర్త జనార్దన్ పిల్లలతోపాటు గత కొంతకాలంగా హైదరాబాదులో నివాసమంటూ స్వగ్రామ పరిధిలో ఓ వివాహానికి హాజరై సోమవారం తిరిగి బయలుదేరారు.

హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి పై గల కొట్రగేట్ ప్రాంతంలో ఆగివున్నా కంటేనేర్ని సోమవారం అర్ధరాత్రి ఢీకొట్టారు.

కారులో ప్రయాణిస్తున్న జయమ్మ (34)అక్కడికక్కడే మృతి చెందగా భర్త జనార్దన్,కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు.

గమనించిన స్థానికులు హుటాహుటిన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో జయమ్మ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు.

# విద్యారంగ అభివృద్ధిని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి**

కేంద్రంలో నరేంద్ర మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసి, విద్యార్థుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలనే కనీస బాధ్యతను పూర్తిగా మరిచిపోయారని పి.డి.ఎస్.యు మాజీ జిల్లా అధ్యక్షుడు ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్ అన్నారు.

రాష్ట్రంలోని ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుండి పేద ,మధ్య తరగతి వర్గాల విద్యార్థి తల్లిదండ్రులకు విముక్తి ఎప్పుడు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు తమ కన్న పిల్లలను చదివించుకోవటమే తలకు మించిన భారంగా మారిందన్నారు. ఫీజుల భారంతో లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు విద్య వ్యవస్థను ప్రైవేట్ ,కార్పొరేట్ పెట్టుబడిదారి మాఫియా చేతుల్లో పెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేపర్ లీకేజీ దారులకు ,రేపిస్టు మూకలకు అండగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తోందని మండిపడ్డారు. దేశంలో 12 సంవత్సరాల మోడీ పాలనలో వివిధ ఎంట్రన్స్ పరీక్షలు జాబ్ ఓరియెంటెడ్ పరీక్షలు 145 నిర్వహించగా 89 పరీక్షలు లీకేజీ కి గురయ్యాయని ,ఇవన్నీ బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయని తెలిపారు. పేపర్ లీకేజీ కారణంగా ప్రతిసారి లక్షలాదిమంది విద్యార్థులు కష్టపడి చదివిన చదువులు బూడిదలో పోసిన పన్నీరుల మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనర్ బాలికల పైన స్త్రీలపైన యదేచ్ఛగా అత్యాచారాలు, దాడులు హత్యలు కొనసాగుతున్నాయని ,వీటిలో 40 శాతానికి పైగా కేసులు బీజేపీ అనుబంధ సంఘాల నాయకుల పైనే నమోదు కావటం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరత్ ఫోక్సో కేసులో అరెస్టు ఐన సందర్భంగా చట్టం పట్ల అపార గౌరవం ఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాడని ఎద్దేవ చేశారు , చట్టం పట్ల న్యాయం పట్ల అంతటి గౌరవమే ఉంటే బండి సంజయ్ తన కొడుకును ముందస్తుగా పోలీసులకు అప్పగించకుండా హైకోర్టులో ముందస్తుబెయిల్ ఇప్పించడానికి ఎందుకు శతవిధాల ప్రయత్నించాడని ప్రశ్నించారు. దేశంలోని ప్రజలకు బిజెపి నాయకుల వల్లనే ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్నదనే విషయాన్ని నేటి విద్యార్థి, యువత అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య బలోపేతానికి చొరవ చూపాలని ,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి ,పగడ్బందీగా అమలు చేయాలని ,నీట్ మరియు ఇతర పేపర్ లీకేజీ ఘటనలపై సమగ్ర విచారణ జరుపాలని ,విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ మరియు ప్రణాళికలు రూపొందించాలని, ప్రభుత్వ విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమిస్తామని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.



# వారం రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి





**నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి**

మరికల్ గురుకుల పాఠశాలలో రూ.43 లక్షలతో చేపట్టిన వివిధ మరమ్మతు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ మరికల్ గురుకుల పాఠశాల/కళాశాలను సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న శానిటేషన్, ఎలక్ట్రికల్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. పాఠశాలలో డ్రైనేజీ నిండిపోయిందని, కొన్ని మరుగు దొడ్ల మరమ్మతు చేయిస్తే వినియోగంలోకి వస్తాయని ప్రిన్సిపల్ నాగ మణిమాల కలెక్టర్ కు తెలపగా, ముందుగా మరుగు దొడ్ల మరమ్మతు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పాఠశాల కు చెందిన వాటర్ ట్యాంకు నిండి నీరు వృథాగా పారుతుండటం గమనించిన కలెక్టర్ వాటర్ ట్యాంకు పైపులైన్ కు ఆన్ ఆఫ్ వాల్ పెట్టించమని ప్రిన్సిపల్ కు సూచించారు. అక్కడే ఒక ఇంకుడు గుంత నిర్మించాలని ఏ పీ వో ను ఆదేశించారు. పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతు పనులన్నీ వారం రోజుల్లో పూర్తి కావాలని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల వంట ఏజెన్సీ వాళ్ళు వచ్చే నెల నుంచి వంట చేయమని, తమకు రేట్లు గిట్టుబాటు కావడం లేదని చెబుతున్నారని, పాఠశాల ప్రారంభం అయితే విద్యార్థులకు వంట వండటానికి ఇబ్బందులు ఏర్పడతాయని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్.. కొత్త ఏజెన్సీకి వంట బాధ్యతలు అప్పగించాలని,లేదంటే మహిళా సంఘాల సభ్యులకు ఏజెన్సీ ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాల ప్రారంభం అయ్యేలోపు సమస్య ను పరిష్కరించాలని తెలిపారు. వంట ఏజెన్సీ, పండ్లు, గుడ్లు, ఇతర నిత్యావసర సరుకులు సరఫరా కు సంబంధించి అన్నింటికి టెండర్లు పిలవాల్సి ఉందని, ఇంకా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ప్రిన్సిపాల్ కలెక్టర్ కు వివరించారు. టెండర్ల ప్రక్రియ కు ఆదేశాలు వచ్చేలోపు పాఠశాల వంట ఏజెన్సీ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియ ఎప్పుడూ ప్రారంభమైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, మరికల్ తహాసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో పృథ్వీరాజ్, పీఆర్ డీ. ఈ, ఏ. ఈ పాల్గొన్నారు.

## అన్నదాతల సమస్యకు అప్పటికప్పుడే పరిష్కారం

నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి

తమకు న్యాయం చేయాలని కోరిన అన్నదాతలకు జిల్లా పాలన అధికారి అప్పటికప్పుడే స్పందించి పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారికి ఫోన్ చేసి అక్కడిక్కడే ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహ పరిశీలనకు వచ్చిన కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ను మండలానికి చెందిన కొంత మంది రైతులు కలసి తాము కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధ్యానం లో మరికల్ వేంకటేశ్వర రైస్ మిల్లు యజమాని కోత విధించినట్లు రైతులు కలెక్టర్ తో మొర పెట్టుకున్నారు. స్పందించిన కలెక్టర్ వెంటనే సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్ కు ఫోన్ చేసి ధన్వాడ రైతులకు వెంకటేశ్వర రైస్ మిల్లు యజమాని విధించిన కోత పై విచారణ చేసి సాయంత్రం వరకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రైతులకు న్యాయం చేయాలని అధికారికి సూచించారు. దీంతో ఆ రైతులు కలెక్టర్ కు వినమ్రత తో కృతజ్ఞతలు తెలిపారు.



## ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మార్చండి





**నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి**

ధన్వాడ మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం పూర్తిగా శిథిలావస్థ కు చేరిందని, వసతి గృహాన్ని అక్కడి నుంచి మార్చి వేరే అనువైన భవనంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళ వారం ఆమె ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లోపల పై కప్పు పెచ్చులూడి ఉండటం, వంటగది పై కప్పు కూడా శిథిలావస్థకు చేరటం, వసతి గృహ మరుగు దొడ్లు, స్నానపు గదుల కు తలుపులు లేకపోవడాన్ని చూసిన కలెక్టర్ మరమ్మతులు చేయించినా లాభం లేదని, భవనం పూర్తిగా కూలిపోయే పరిస్థితి ఉందని, ఇక వచ్చే నెల పాఠశాలలు పునః ప్రారంభం వరకు ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని వేరే చోటికి, మరికల్, లేదా నారాయణ పేట జిల్లా కేంద్రంలో విద్యార్థులకు అన్ని వసతి,సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ,లేదా ప్రైవేటు భవనంలోకి మార్చాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్ కు సూచించారు. అలాగే ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చి వేసి అక్కడే నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదించాలని చెప్పడంతో ఇప్పటికే నూతన భవన నిర్మాణానికి రూ.3 కోట్ల 22 లక్షలతో ప్రతిపాదనలు పంపించడ జరిగింది అని సాంఘిక సంక్షేమ అధికారి కలెక్టర్ కు తెలిపారు. అలాగైతే ప్రస్తుతానికి ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహం కోసం ఏదైనా అద్దె భవనాన్ని చూసి, మార్చేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ తహశీల్దార్ సింధూజ, ఎంపీవో, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దహర్తి తీర్చేందుకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం.

**నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి**

ప్రజల దాహార్తి తీర్చేందుకు నారాయణపేట జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయనైనది అని నారాయణపేట జిల్లా లేబర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ తిలక్ సిఐటియు, జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మంగళవారం రోజు ప్రారంభించారు.

అంబేద్కర్ చౌరస్తాలో మరియు లేబర్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఎండాకాలం తీవ్ర రూపం దాల్చడం వలన ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం కార్మిక శాఖ తరపున చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో కార్మిక శాఖ కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్ కవిత,సిఐటియు జిల్లా నాయకులు నరహరి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జాజాపూర్ తాయప్ప ,వి ఆర్ ఎ సంఘం నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు



# వైష్ణవి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తుల ర్యాలీ

**– మహిళల భద్రతపై ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేతల డిమాండ్**



**జడ్చర్ల, మే 19 ( ప్రజా జ్యోతి )**

ఇటీవల దారుణ హత్యకు గురైన వైష్ణవి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా సిగ్నల్ గడ్డ వద్ద ప్రారంభమైన ర్యాలీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం, గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు కొవ్వత్తులు వెలిగించి వైష్ణవికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులు, హత్యలు సమాజాన్ని కలవరపెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైష్ణవి ఘటన అత్యంత బాధాకరమైందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. నిందితులకు కఠిన శిక్షలు విధించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. యువతలో సామాజిక బాధ్యత పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జోగు రాములు మృతి తీరని లోటు

**– ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్**



**గోపాల్ పేట, మే 19 (ప్రజాజ్యోతి):**

వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలానికి చెందిన వెలుగు దినపత్రిక జర్నలిస్టు జోగు రాములు అకాల మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ పేర్కొన్నారు. జోగు రాములు మరణవార్త తెలుసుకున్న వెంటనే టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులతో కలిసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నిబద్ధతతో పనిచేసిన జర్నలిస్టు జోగు రాములు సేవలు మరువలేనివని అన్నారు. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌తో చర్చించి మృతుడి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా, ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడులు ఎదుర్కొంటూ అనారోగ్యం, రోడ్డు ప్రమాదాలు తదితర కారణాలతో మరణిస్తున్న ఘటనలు బాధాకరమని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. జర్నలిస్టులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని, ఆరోగ్య, విద్య, వైద్య రంగాల్లో సంఘం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవరావు, జిల్లా కార్యదర్శి రాజు, రాష్ట్ర హౌసింగ్ సొసైటీ సభ్యుడు శ్రీనివాసరావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వాస తిర్పతయ్య ఎన్నిక



**వెల్దండ (ప్రజా జ్యోతి )మే 19:**

వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా వాస తిర్పతయ్య ఎన్నికయ్యారు మంగళవారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కన్వీనర్ మల్లిపెద్ది శివకుమార్, జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. సందర్భంగా వాస తిరుపతయ్య గారిని అధ్యక్షునిగా ప్రకటించి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, రమణ బొడ్డు రమణ , నరసింహారావు, రవి, సురేష్, మిర్యాల రాజయ్య, పూరి వెంకటయ్య, పూరి వజ్ర లింగం , పూరి రమేష్, జూలూరి బాలస్వామి, జూలూరు కుమార్ స్వామి, అల్లం పెల్లి కృష్ణ, పూరి శివ, పూరి అనిల్, బికుమాండ్ల శ్రీనివాస్, బికుమాండ్ల రాజు, కాసం అరవింద్, సైదులు, నవీన్, రాఘవేందర్, సంతు, వాస అరుణ్ తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వాస తిరుపతయ్య ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నారెడ్డిని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే బీరం

**చిన్నంబావి, మే 19 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు కేసిరెడ్డి చిన్నారెడ్డి మాతృమూర్తి కేశిరెడ్డి పుల్లమ్మ మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం గ్రామానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం చిన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పుల్లమ్మ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారెడ్డిని ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంజీత్ కుమార్, నరేందర్ రెడ్డి, జయగౌడ్, ఈదన్న యాదవ్, వడ్డేమాన్ రామకృష్ణ, తగరం కురుమయ్య, బాబు యాదవ్, డేగ శేఖర్ యాదవ్, హిట్లర్ నరసింహ, గూడెం కృష్ణ, సీ బాబు, తగరం ఉగ్ర నరసింహతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో చెక్కులు అందజేత

**కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ**




**వెల్దండ (ప్రజా జ్యోతి) మే 19:**

ముఖ్యమంత్రి సహాయనిది క్రిశీద కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు అయిన ఒక లక్ష పది వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో బాధితుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనారోగ్య సమస్యలకు చికిత్స పొందలేని పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన పథకం ముఖ్యమంత్రి సహాయనిధి అన్నారు. ఈ పథకం ద్వారా పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం చిన్నయ్యకి అరవై వేలు, కాటిక శ్రీశైలంకి ముప్పైతొమ్మిది వేలు, కొమ్మగోని జ్యోతికి పదకొండు వేల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి అన్నదానానికి లక్ష విరాళం



**మల్దకల్ మే 19(ప్రజా జ్యోతి):**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించడానికి గాను ఏర్పాటు చేసిన అన్నదాన ట్రస్ట్ కు హైదరాబాద్కు చెందిన నిర్మలాదేవి సురేందర్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారికి రూ.1లక్ష ఆన్లైన్ ద్వారా జమ చేశారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవాలయం అర్చకులు ఆశీర్వదించి స్వామివారి శేష వస్త్రాన్ని పట్వారి అరవిందరావు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ విశిష్టతను గురించి వివరించారు.

## డాక్టర్ విజయ మృతి సమాజానికి తీరని లోటు

**కల్వకుర్తి, మే 19 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ మృతి సమాజానికి తీరని లోటు అని వందేమాతరం షటిల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వి ఎం ఎఫ్ షటిల్ కోర్టులో ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జఎట అసోసియేషన్ అధ్యక్షులు శశాంక్ రెడ్డి ,కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ మాట్లాడుతూ అనతి కాలంలోనే డాక్టర్ విజయ్ ప్రజా వైద్యునిగా గొప్ప పేరు పొందారని వారు అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడం కల్వకుర్తి ప్రజానీకానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకర్షించారు. కార్యక్రమంలో కిషోర్ రెడ్డి , దుబ్బ నాగేష్ జూలూరి ప్రకాష్,అంజి, బాబురావు,మురళి, శీను, విజయ్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శివ, డాక్టర్ రఘు బాబు, పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర బస్సు దొంగల ముఠా అరెస్ట్

- 10 తులాల బంగారం, కియా కారెన్స్ కారు స్వాధీనం
- జడ్చర్ల పోలీసుల చాకచక్యానికి ఎస్పీ జానకి ప్రశంసలు

**జడ్చర్ల, మే 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న బస్సు దొంగతనాల కేసులను ఛేదిస్తూ హర్యానా రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర ప్రొఫెషనల్ జేబుదొంగల, బ్యాగ్ దొంగల ముఠాను జడ్చర్ల పోలీసులు అరెస్ట్ చేసినట్లు మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి సుమారు 10 తులాల బంగారం, నేరాలకు ఉపయోగించిన కియా కారెన్స్ కారు (హెచ్ ఆర్ 16 ఏ బీ 6156) స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్టయిన నిందితులు హర్యానా రాష్ట్రంలోని భివానీ జిల్లాకు చెందిన సందీప్, అశోక్, ప్రవీణ్, రాజేష్, సునీల్ కుమార్, సచిన్‌గా గుర్తించారు. వీరిలో సందీప్, సచిన్ పాత నేరస్థులని పోలీసులు తెలిపారు.

డీఎస్పీ వివరాల ప్రకారం నిందితులు రద్దీగా ఉండే బస్సుల్లో సాధారణ ప్రయాణికుల్లా ఎక్కి, ఒంటరిగా ప్రయాణించే మహిళలు లేదా బంగారం ఉన్న బ్యాగులను లక్ష్యంగా చేసుకునేవారు. ప్రయాణికుల మధ్య ఉద్దేశపూర్వకంగా హడావిడి సృష్టించి, ఆ సమయంలో షార్ప్‌నర్ కత్తితో బ్యాగులను కట్ చేయడం లేదా జిప్ తెరిచి బంగారం దొంగిలించి, బస్సు కదులుతుండగానే దిగిపోయి కారులో పరారయ్యేవారని తెలిపారు. ఈ ముఠా ఈ నెల 7న జడ్చర్ల నేతాజీ చౌరస్తా వద్ద ఒక మహిళ బస్సు ఎక్కిన అనంతరం ఆమె బ్యాగులోని బంగారాన్ని దొంగిలించి కర్నూల్ వైపు పరారైనట్లు తెలిపారు. అలాగే మే 18న జడ్చర్ల బస్ స్టాండ్ వద్ద ఆటోలో వచ్చిన ప్రయాణికులను వెంబడించి, ఫ్లైఓవర్ సమీపంలో బ్యాగ్ కట్ చేసి బంగారం దొంగిలించినట్లు వెల్లడించారు.



మంగళవారం ఉదయం మళ్లీ దొంగతనం చేసేందుకు జడ్చర్ల బస్ స్టాండ్ సమీపానికి వచ్చిన నిందితులను వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్.ఐ కె.మల్లేష్ మరియు సిబ్బంది గుర్తించారు. పోలీసులు కనిపించగానే నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు చాకచక్యంగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి దొంగిలించిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రెండు బంగారు నెక్లెస్‌లు, ఏడు జతల బంగారు కమ్మలు, ఒక ముక్కు పుడక, మూడు బంగారు లాకెట్లు, ఆరు బంగారు పట్టీలు, మూడు బంగారు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించి అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన జడ్చర్ల ఇన్స్పెక్టర్ కమలాకర్, ఎస్.ఐ కె.మల్లేష్, పోలీసు సిబ్బంది విష్ణుమూర్తి, నరసింహరాజులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రత్యేకంగా అభినందించారు.

## కోటకొండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో





**నారాయణపేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్, సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు అయినా సూచించారు, అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని వారు సూచించారు, ఉస్కా కావాలంటే ఆన్లైన్లో బుక్ చేసుకుని తెప్పించుకోవాలని పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందుబాటులో ఉందని తెలియజేశారు, ఎవరు మధ్యలోనే ఆపకుండా ఇళ్లను వారు సూచించారు, మీకు ఎలాంటి గ్రామ సర్పంచ్ దృష్టికి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరిస్తారని కాబట్టి లబ్ధిదారులందరూ అనుకున్న విధంగా అందరూ నిర్మాణం చేపట్టాలని దానికి అందరూ సహకరించాలని కోరారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభంజన్ రావు, బొల్లు రాము , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కావాలి నవీన్, మాజీ వార్డు మెంబర్ చెవుల మల్లేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు,

## జిల్లా క్రికెట్ జట్ల ఎంపికకు ప్రాబబుల్స్ ఎంపిక

గద్వాల మే 19(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ శిబిరంలో భాగంగా మంగళవారం జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియ చేపట్టారు.ఈ శిక్షణ శిబిరంలో మొత్తం 175 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.వారికి శిక్షణ అందిస్తూ,ప్రతిభ ఆధారంగా అండర్-12,అండర్-14,అండర్-16విభాగాల నుంచి ఒక్కో కేటగిరీలో 25 మంది క్రీడాకారులను ప్రాబబుల్స్‌గా ఎంపిక చేశారు.అనంతరం ప్రత్యేక మ్యాచ్‌లు నిర్వహించి, ప్రతి విభాగం నుంచి తుది జట్టుకు 18 మందిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ తెలిపింది.ఎంపికైన క్రీడాకారులతో ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లు నిర్వహించనున్నట్లు,వాటి ఆధారంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్ల ఎంపిక చేపడతామని నిర్వాహకులు తెలిపారు.నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణ కార్యక్రమంలో క్రీడాకారులకు సాంకేతిక నైపుణ్యాలు,క్రీడా మెలకువలు నేర్పించి ఉత్తమ ఆటగాళ్లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ కుమార్,కార్యదర్శి శ్రీనివాసులు,కోచ్‌లు రిషి,ఖయ్యూం,సీనియర్ క్రీడాకారులు కలీం,రామకృష్ణ,హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ వెనేపల్లి గణేష్ రావు ఆర్థిక సహాయం.



**వంగూర్ మే 19 (ప్రజాజ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండల కేంద్రానికి చెందిన బండపల్లి లక్ష్మణ్ 23 సం వయస్సు కొంతకాలంగా అనారోగ్యంతో మృతి చెందారు.. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేశ్ రావు మరియు మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, డిండి బాలస్వామి,వార్డ్ మెంబర్లు బండపల్లి శివకుమార్ లట్టుపల్లి మురళి,రమేష్, శ్రీశైలం,టీడీపీశీను, బుచ్చిరాములు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు....

## ఫరీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**జడ్చర్ల, మే 19 ( ప్రజా జ్యోతి )**

జడ్చర్ల పట్టణంలోని బిస్మిల్లా హోటల్ యజమాని ఫరీద్ చిచ్చా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎర్ర శేఖర్, ఫరీద్ మరణం బాధాకరమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పైన గుంతలు పూడ్చిన సర్పంచ్

చిన్నంబావి మే 19 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండల కేంద్రం నుంచి పెద్దమారూర్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొనడంతో గ్రామ సర్పంచ్ కేతాపాగ జయమ్మ స్పందించారు.ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో కలిసి రహదారిపై ఉన్న గుంతలను కాంక్రీట్‌తో పూడ్చించారు. దీంతో గ్రామ ప్రజలు, బాటసారులు, వాహనదారులు ఊరట వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గుంతలను తాత్కాలికంగా పూడ్చించినట్లు తెలిపారు. అధికారులు స్పందించి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరారు. గ్రామస్తులు సర్పంచ్, ఉప సర్పంచ్ చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ యాదవ్,కే లక్ష్మయ్య, కె వెంకటేశ్వర్లు ఎస్ శ్రీనివాసులు, పారిశుధ్య కార్మికులు రామకృష్ణ, వాటర్ మాన్ ఎల్లయ్య, శ్రీనివాసులు, బక్కన్న, పద్మ, రాజేశ్వరి, తదితరులు ఉన్నారు



# బంగారు వ్యాపారస్తుల నిరసన

## కలెక్టర్‌కు వినతి  బైక్ ర్యాలీ నిర్వహణ

**నారాయణ పేట ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి**

నారాయణపేట పట్టణ కేంద్రంలో రాష్ట్ర బులియన్ మర్చంట్ ఉపాధ్యక్షులు హరి నారాయణ్ బట్టడ్ పిలుపు మేరకు బుధవారం బంగారు దుకాణాలను బంద్ చేసి నిరసన తెలిపారు కేంద్ర ప్రభుత్వం బంగారు వ్యాపారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ జిల్లా కేంద్రంలో బంగారు వ్యాపారులు ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా బసవేశ్వర స్వామి దేవాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు వ్యాపారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు బంగారం కొనుగోలు చేయవద్దని సూచించడం, అలాగే బంగారం దిగుమతి సుంకాన్ని 6 శాతం నుంచి 15 శాతం వరకు పెంచడం వల్ల బంగారు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాలు వ్యాపారులపై కక్ష సాధింపు చర్యలేనని విమర్శించారు బంగారు వ్యాపారంతో పాటు స్వర్ణకారులు కూడా తీవ్ర ప్రభావానికి గురవుతారని, కోట్లాది మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు గోల్డ్ ఇండస్ట్రీ ద్వారా జీడీపీకి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతుందని, 1990--91 లిబరలైజేషన్ విధానాల తర్వాత ఈ రంగం అభివృద్ధి చెందిందని తెలిపారు అయితే



ప్రస్తుతం అధిక సుంకాలు, కఠిన నిబంధనలు విధించడం వల్ల పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సరాఫ్ నాగరాజు, షఫీచాంద్ సరాఫ్, కార్తీక్, దస్తగిరి చాంద్, బులియన్ మర్చంట్ పట్టణ కార్యదర్శి సి. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు తఖీచాంద్, కోశాధికారి వెంకటయ్య, హరీష్ బట్టడ్, సాఖేత్ బట్టడ్‌తో పాటు మరికల్, మక్తల్, మద్దూర్ ప్రాంతాల వ్యాపారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు





## ఎస్పీ టి.శ్రీనివాస రావు

**గద్వాల మే 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.యువత భవిష్యత్తును దెబ్బతీసే డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వలు,విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టిందన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు నార్కోటిక్ జాగిలం "జిమ్మీ"సహాయంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికే గద్వాల టౌన్,గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోనిభీమ్‌నగర్,చింతలపేట,గంజిపేట,దౌదర్‌పల్లి,సంగాల,జమ్మిచేడు,గు(రంగడ్డ,జనగాంపల్లి,అనంతపురం,బసల్ చెరువు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో వాహనాలు, బ్యాగులు,పాన్ షాపులు,కిరాణా దుకాణాలు,అనుమానాస్పద వస్తువులను నార్కోటిక్ జాగిలం"జిమ్మీ"సహాయంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.యువత ఎక్కువగా సంచరించే ప్రాంతాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,"డ్రగ్స్ మహమ్మారి సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది.ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు.అక్రమ రవాణా,నిల్వలు,విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాల సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ప్రజల సహకారంతో జిల్లాను"డ్రగ్ ఫ్రీ జిల్లా"గా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని ఎస్పీ స్పష్టం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష, జరిమానా

### – మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు : వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య

మహబూబ్‌నగర్, మే 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి  ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. తనిఖీల సమయంలో మద్యం సేవించి ఆటోను నిర్లక్ష్యంగా నడుపుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షల్లో అతను మోతాదుకు మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్. శశిధర్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో న్యాయస్థానం మంగళవారం ఆ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.3 వేల నగదు జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

"ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు.



## రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు

### – సేంద్రియ వ్యవసాయం, నీటి సంరక్షణపై అవగాహన



**మహమ్మదాబాద్, మే 19 ( ప్రజా జ్యోతి )**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక రైతు వేదికలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త పరిమళ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. పంటల ఎంపికలో రైతులు జాగ్రత్త వహించాలని, తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం ద్వారా నీటి సమస్యను తగ్గించవచ్చని తెలిపారు. నేల పరీక్షలు చేయించి శాస్త్రీయ పద్ధతిలో ఎరువులు వినియోగిస్తే పంటలు ఆరోగ్యంగా పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని చెప్పారు.

రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంలాల్, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాఘవేందర్ రెడ్డి, డీసీసీ సభ్యుడు అనంతయ్య గుప్తా, విష్ణువర్ధన్ రెడ్డి, చిన్నయపల్లి సర్పంచ్ శ్రీనివాస్, బీజేపీ అధ్యక్షుడు కృష్ణ, యాదయ్య, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**
**నాగర్ కర్నూల్ మే 19**

నాగర్‌కర్నూల్‌లో వానాకాలం 2026 సన్నద్ధతపై ఎరువుల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో యూరియా వినియోగం తగ్గించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు.నాగర్‌కర్నూల్ జిల్లా లో రానున్న వానాకాలం 2026 వ్యవసాయ సీజన్‌కు సంబంధించిన సన్నద్ధతపై జిల్లా స్థాయి ఎరువుల పర్యవేక్షణ కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అధికారులు,  ఎరువుల కంపెనీల ప్రతినిధులు, హోల్‌సేల్ డీలర్లు, అలాగే పిఐసిఎస్ ప్రభుత్వ అనుమతినిచ్చిన డీలర్లు హాజరయ్యారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూసార సంతులనం దెబ్బతిని, దీర్ఘకాలంలో పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువులు, సూక్ష్మ పోషకాలు, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.భూసార పరిరక్షణే లక్ష్యంగా రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువుల వినియోగాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. పంట అవసరాలకు అనుగుణంగా ఎరువులు వాడటం ద్వారా మాత్రమే మెరుగైన దిగుబడులు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు.గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు  మరింత చురుకుగా పనిచేసి రైతులకు ఎరువుల సరైన వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో శాస్త్రీయ మార్గదర్శకత్వం అందించడం అత్యంత అవసరమని ఆయన తెలిపారు.ఎరువుల దుకాణదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అవసరానికి మించి ఎరువులు విక్రయించరాదని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే రైతులను ఇతర అనవసర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

